# క్రిస్మస్‌కు ముస్తాబైన రాజేంద్రనగర్‌లోని చర్చీలు








ఉప్పర్ పల్లి లో జరిగిన మెర్రీ క్రిస్మస్ వేడుకలలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు పామెన భీమ్ భారత్, పలుగుచెరువు మహేష్, అనుముల జాన్ పాల్

రెవరెండ్ కె సుందర్ పాల్





రెవరెండ్ సీ హెచ్ జాన్ మోజెస్ రెవరెండ్ కె నతానియేల్ రెవరెండ్ డాక్టర్ జాషువా గుమ్మళ్ళ

## క్రిస్మస్ ఈవ్ లు, క్రీస్తు పుట్టుక నాటక ప్రదర్శనలు

బుద్వేల్, డిసెంబరు 24 (నమస్తే ఉదయం) : క్రిస్మస్ వేడుకలకు రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని చర్చీలు ముస్తాబయ్యాయి. గురువారం క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించడానికి క్రైస్తవ సంఘాలు, విశ్వాసులు అన్ని ఏర్పాట్లు చేసుకున్నారు. నెల రోజులుగా క్రైస్తవుల ఇళ్లలో క్రిస్మస్ క్యారెల్స్ ను నిర్వహించి యేసు క్రీస్తు జన్మించాడని చెబుతు పాటలు పాడి సంబరాలు చేసుకున్నారు. క్రైస్తవ సోదరులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. క్రిస్మస్ కు ముందు మ ంగళ, బుధవారాలలో చర్చీలలో క్రిస్మస్ ఈవ్ కార్యక్రమాలను నిర్వహించారు. క్రీస్తు పుట్టుక నాటకాన్ని ప్రదర్శించి, సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఉప్పర్పల్లిలో నవ యువ య వజన సంఘం ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి సెమి క్రిస్మస్ వేడుకలను నిర్వహించారు. ఈ వేడుకలలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పామెన బీమ్ భారత్, పలుగుచెరువు మహేశ్, అనుమూల జాన్ పాల్ తో పాటు పలువురు పాస్టర్లు పాల్గొన్నారు. శివరాంపల్లి లోని చర్చిలో జరిగిన సెమి క్రిస్మస్ వేడుకలలో రాజేంద్రనగర్ మండల పాస్టరమ్మ ల ఫెలోషిప్ కోశాధికారి సిస్టర్ ఫిబే బాబుజీ పాల్గొని బైబిల్ సందేశాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పి.అర్చన జయప్రకాశ్, చర్చి పాస్టరమ్మ సిస్టర్ పద్మ ఇశ్రాయేల్ లు పాల్గొన్నారు. రాజేంద్రనగర్ మన్నా చర్చిలో క్రిస్మస్ ఈవ్ కార్యక్రమం కన్నుల పండువగా జరిగిం ది. మహిళలు క్రీస్తు పుట్టుక నాటకం ప్రదర్శించారు. పాస్టర్ రెవరెండ్ సీహెచ్ జాన్ మోజెస్ బైబిల్ సందేశాలను అందచేశారు. సిస్టర్ సీహెచ్ ప్రభావతి ప్రార్థనలు చేశారు.

**ప్రతి చర్చీలో నెల రోజులుగా సంబరాలు :**

రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని ప్రతి చర్చీలో నెల రోజులుగా సంబరాలు జరుగుతున్నాయి. క్రిస్మస్ క్యారెల్స్ నిర్వహించి లోక రక్షకుడు ఉదయించాడని చాటి చెప్పుతు సంబరాలు చేసుకుం టున్నారు. క్రిస్మస్ ఈవ్ కార్యక్రమం నిర్వహించి క్రీస్తు పుట్టుక గురించి వివరిస్తున్నారు. నాటక ప్రదర్శనలు, సాంస్కృతిక కార్యక్రమాలతో చర్చీలన్ని సందడిగా మారాయి. క్రిస్మస్ ట్రీలను ఏర్పాటు చేసుకుని సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. వివిధ చర్చీలలో జరిగిన క్రిస్మస్ సంబరాలలో పాస్టర్లు రెవరెండ్ పి.స్వర్ణ కుమార్, రెవరెండ్ సీహెచ్ సునీల్ సామ్యూల్, రెవరెండ్ జేపీ పాల్, రెవరెండ్ ఎం విజయ్ కుమార్, రెవరెండ్ సీహెచ్ జాన్ వెస్లీ, రెవరెండ్ సామ్యూల్ రాజు, రెవరెండ్ ఎన్ రాజారాం. రెవరెండ్ పాల్ దేవరాజ్, రెవరెండ్ లీనా దేవదాస్, పాస్టర్ సీహెచ్ దీనకర్ తదితరులు పాల్గొన్నారు.

**ప్రేమామయుడు యేసయ్య : రెవరెండ్ డాక్టర్ జాషువా గుమ్మళ్ళ**

యేసయ్య ప్రేమామయుడు అని జాషువా గుమ్మల్ల మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు రెవరెండ్ డాక్టర్ జాషువా గుమ్మల్ల అన్నారు. ప్రపంచానికి ప్రేమను పంచేవారిగా క్రైస్తవులు ఉండాలన్నారు. అందుకోసం యేసయ్య బోధించిన మార్గాన్ని ప్రతి ఒక్కరికి తెలియచేయాలని కోరారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం ప్రజలకు, క్రైస్తవులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు

తోటి వారికి యేసయ్య ప్రేమను పంచాలి : రెవరెండ్ కె సుందర్ పాల్, రాజేంద్రనగర్ పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు

యేసు క్రీస్తు ఈ లోకానికి రక్షణ అందజేసి తన ప్రేమను ప్రజలందరికి పంచడానికి వచ్చాడు. క్రైస్తవులు కూడా తోటి వారికి తమ ప్రేమను పంచాలి. ఆపదలో ఉన్న వారిని అదుకునేటట్లు ఉం డాలి. అప్పుడే నిజమైన క్రిస్మస్ జరుపుకున్నట్లు ఉంటుంది. క్రిస్మస్ సందర్భంగా ముఖ్యమంత్రి ఎ రేవంత్రెడ్డి క్రైస్తవ సంఘాలకు అందిస్తున్న చేయూత కార్యక్రమాలు బాగున్నాయి. రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాశ్ గౌడ్ క్రైస్తవులకు అండగా నిలిచి అన్ని వేళలలో సహకరిస్తున్నారు. ఆయనకు ధన్యవాదాలు

ప్రపంచ వ్యాప్తంగా జరుపుకునే పండుగ క్రిస్మస్ : రెవరెండ్ సీహెచ్ జాన్ మోజెస్, రాజేంద్రనగర్ మండల పాస్టర్స్ ఫెలోషిప్ గవర్నింగ్ బాడీ సభ్యులు :

ప్రపంచంలోని అన్ని దేశాలలో డిసెంబర్ 25న క్రిస్మస్ వేడుకలు నిర్వహిస్తారు. క్రిస్మస్ పండుగ ప్రజలందరి పండుగ. సర్వలోకానికి వెలుగును పంచడానికే యేసు క్రీస్తు భూలోకంలో జన్మిం చారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు.

దేశం కోసం, అన్ని వర్గాల ప్రజల కోసం ప్రార్థనలు చేయాలి : రెవరెండ్ కె.సతానియేల్, రాజేం ద్రనగర్ నియోజకవర్గం పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్యక్షులుదేశం కోసం, అన్ని వర్గాల ప్రజల క్షేమం కోసం ప్రతి క్రైస్తవుడు ప్రార్థించాలి. అనేక సమస్యలు, ఇబ్బందుల నడుమ దేశం ఉందని, ఆ సమస్యలన్నింటి నుంచి దేవుడు ప్రజలందరిని కాపాడాలని ప్రార్థనలు చేయాలి. రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో క్రైస్తవులకు, క్రైస్తవ సంఘాలకు చేస్తున్న ప్రోత్సాహక కార్యక్రమాలు బాగున్నాయి.




# బొల్లారంలో ఘనంగా భారత్ విశ్వగురు అభియాన్ ర్యాలీ

## తులసి మొక్కలు పంపిణీ

పటాన్ చెరు, డిసెంబర్ 24 (నమస్తే ఉదయం): భారత్ విశ్వగురు అభియాన్ ర్యాలీని బొల్లారంలో ఘనంగా నిర్వహించారు. సంత్ శ్రీ ఆశారాం జి బాపు ఆశ్రమం హైదరాబాద్ ఆధ్వర్యంలో బొల్లారం లోని శ్రీ వాగ్దేవి పాఠశాల మరియు కేవీఆర్ ఉన్నత పాఠశాలలకు చెందిన సుమారు 200 మంది విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. భారతదేశం ప్రాచీన జ్ఞానం, సాంస్కృతిక వారసత్వం మరియు ప్రపంచానికి మార్గదర్శిగా నిలిచే శక్తిని ప్రతిబింబించే నినాదాలతో విద్యార్థులు ర్యాలీని చేపట్టారు. అందరిలో దేశాభిమానం, ఏకతాటిపై నిలిచే భావనను పెంపొందిస్తూ, భవిష్యత్తులో భారత్ విశ్వ గురువుగా నిలవాలనే సంకల్పాన్ని ఈ ర్యాలీ ద్వారా వ్యక్తపరిచింది. భారత్‌ను మళ్లీ విశ్వగురువుగా ప్రతిష్ఠించాలనే మహత్తర ఆశయంతో, అలాగే భారతదేశపు ప్రాచీన జ్ఞానం, ఋషి పరంపర మరియు జ్ఞానవిజ్ఞాన సంపదను తిరిగి ప్రేరేపించాలనే లక్ష్యంతో ఈ యాత్రను సంత్ శ్రీ ఆశారాం జీ బాపూ ఆశ్రమం, హైదరాబాద్ వారు నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా యువతలో దేశాభిమానం, ఆధ్యాత్మిక చైతన్యం మరియు భారతీయ విలువలపై గర్వభావాన్ని నింపే ప్రయత్నం చేశారు. యాత్ర తులసి పూజన్ ఆర్తితో ఘనంగా ముగిసింది. ఈ సందర్భంగా భక్తిశ్రద్ధలతో తులసి దేవికి పూజలు నిర్వహించి, పాల్గొన్న వారందరికీ సుమారు 1000 తులసి కుండీలను యోగా పుస్తకాలతో కలిసి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం అందరిలో ఆధ్యాత్మిక భావనతో పాటు ఆరోగ్యంపై అవగాహనను పెంపొందించింది. సంత్ శ్రీ ఆశారాం జీ బాపూ ఆశ్రమాధిపతి శ్రీ శరద్ పోతుల తులసి యొక్క ప్రాముఖ్యతను, దాని ఔషధ గుణాలను వివరంగా తెలియజేస్తూ, తులసి ఆరోగ్యానికి ఎంతగానో ఉపకరిస్తుందని హైలైట్ చేశారు. అలాగే భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకుంటూ ముందుకు సాగితే భారత్‌ను మళ్లీ విశ్వగురుగా తీర్చిదిద్దవచ్చనే సందేశాన్ని ఈ కార్యక్రమం ద్వారా అందించారు. ఈ కార్యక్రమం అందరిలో ఆధ్యాత్మిక భావనతో పాటు ఆరోగ్యంపై అవగాహనను పెంపొందించింది. ఈ కార్యక్రమంలో పాఠశాల వ్యవస్థాపకులు కొత్వాల్ హరికృష్ణా రెడ్డి, ఉదయ్ భాస్కర్ రెడ్డి, సింహాచలం, శ్రీ యోగ వేదాంతం సేవా సమితి హైదరాబాద్ తరుపున విజయ్ పరీక్, జస్సురాజ్, నవీన్ తీర్థని, ఆశిష్ అగర్వాల్, మనోజ్ రచర్లవర్, డాక్టర్. బికాష్ శర్మ, వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.





ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలసిన ప్రొటెస్టెంట్ చర్చిల సీనియర్ ప్రతినిధుల బృందం

# గోనె సోలోమొన్ రాజుకు ఏదేని కార్పొరేషన్ చైర్మన్ పదవి ఇవ్వాలి

## ప్రొటెస్టంట్ చర్చిల సీనియర్ పాస్టర్ల ప్రతినిధి బృందం

బుద్వేల్ , డిసెంబరు 24(నమస్తే ఉదయం) : కాంగ్రెస్ పార్టీ కి అండగా ఉన్న ప్రొటెస్టెంట్ చర్చిల సీనియర్ పాస్టర్ల ప్రతినిధి బృందం బుధవారం ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి ని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో మేము కష్టపడి కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేశామని తెలిపారు . అయితే నేటి వరకు తమకు గుర్తింపు రాలేదని ప్రతినిధి బృందం తెలిపింది. తమ బృందంలో ఒకరైన క్రైస్తవ నాయకులు గోనె సోలమన్ రాజ్‌కు ప్రభుత్వం నామినేట్ కార్పొరేషన్ చైర్మన్ పదవి ఇవ్వాలన్నారు. అలాగే తమ బృందంలో ఉన్న వారికి వైస్ చైర్మన్, డైరెక్టర్లు ఇతర పదవులు ఇవ్వాలని కోరారు . గోనె సోలోమొన్ రాజు క్యారియర్ 1983లో ఎన్ ఎస్ యూ ఐ నగర ప్రధాన కార్యదర్శి గా ప్రారంభమై, ఆపై కాంగ్రెస్ పార్టీలో అనేక పదవులను నిర్వహించారని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్ర 119 నియోజకవర్గ పాస్టర్ల ఫెలోషిప్‌లు, క్రైస్తవ సంస్థలు, వ్యక్తులు గోనె సోలమన్ రాజ్ పదవి కోసం ఏకగ్రీవంగా తీర్మానం చేశారని వేం నరేందర్ రెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. అందుకు వేం నరేందర్ రెడ్డి సానుకూలంగా స్పందించి, తెలంగాణ రాష్ట్రంలో ప్రొటెస్టంట్ క్రైస్తవ నాయకత్వానికి సహకారం అందచేస్తానన్నారు. వచ్చే ఏడాది హైదరాబాద్‌లో ఒక లక్ష మందితో క్రైస్తవుల తో సమావేశాన్ని నిర్వహిస్తామని తెలియచేశారు. వేం నరేందర్ రెడ్డి ని కలసిన వారిలో రెవరెండ్ డాక్టర్ ఎం. పురుషోత్తం, రెవరెండ్ బి. విన్సెంట్, రెవరెండ్ కె. డేనియల్, రెవరెండ్ పి. జయప్రకాష్, బ్రదర్ బెనోని రిచర్డ్, బ్రదర్ బి. ప్రేమ్‌సాగర్ తదితరులు ఉన్నారు.



# ప్రేమ, కరుణకు ప్రతిరూపమే ఏసుక్రీస్తు: ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి( అల్వాల్ సర్కిల్ ) డిసెంబర్ 24 ( ప్రభాకర్ ఉదయం ):- ప్రేమకు కరుణకు ప్రతిరూపమే ఏసుక్రీస్తు అని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. బుధవారం అల్వాల్ సర్కిల్ ఎంఈఎస్ కాలనీ రోడ్ నెంబర్1 ఫిలదేల్ఫియా ప్రార్థన మందిరం లో ముందస్తు క్రిస్మస్ వేడుకలు అరవింద్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ,అల్వాల్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రేమ కరుణకు ప్రతిరూపము ఏసుక్రీస్తు అని అన్నారు. అందరి జీవితాలలో వెలుగులు సాధించాలని వారు తెలిపారు. అనంతరం క్రైస్తవ సోదరులకు త్రాగునీటి బాటిల్లను అందజేశారు. క్రైస్తవులకు అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ దేవదానం, బిఆర్ఎస్ నాయకులు అనిల్ కిషోర్ గౌడ్, జేఏసీ వెంకన్న, ఆనంద్, సాజిద్, క్రైస్తవ సోదర సోదరీమణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మళ్లీ.. అధికారం మాదే

మొదటి పేజీ తరువాయి...

ఓ ఫంక్షన్ హాల్లో బుధవారం కొడంగల్ నియోజక వర్గంలోని పంచాయతీ పాలకవర్గాల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. నూతన సర్పంచ్‌లకు శాలువాలు కప్పి సన్మానించిన తర్వాత సీఎం మాట్లాడారు. ఆయన మాటల్లోనే...

**మీరు రండి.. ముఖాముఖి చర్చిద్దాం..**

'కేసీఆర్.. నీ వయసు, అనుభవానికి గౌరవిస్తాం. ప్రతిపక్ష నాయకుడిగా మీకు హోదా ఉంది. శాసనసభ సమావేశాలు ఏర్పాటు చేశాం. 29 నుంచి చర్చలు జరగనున్నాయి. ఆ రోజు మీరు అడిగినన్ని రోజులు అసెంబ్లీ నడిపిస్తాం. మీరు చెప్పినవన్నీ చర్చకు పెడతాం. ముఖాముఖి చర్చిద్దాం. వెనుక మాట్లాడి.. వెనుక ఉరుకుడు కాదు. అభివృద్ధి, రైతు భరోసా, రుణమాఫీ, ఆడబిడ్డలకు ఇచ్చిన ఉచిత బస్సు మీద మాట్లాడుదామా చెప్పండి. లేకపోతే మీరు ఏం కోరుకుంటారో చెప్పండి. అప్పులా, నీళ్లా, మీరు కట్టి కూలిన కాళేశ్వరమా, టెలిఫోన్ ట్యాపింగా, ఇంకా అభివృద్ధి మీదనా. షాదీ ముబారక్, కల్యాణలక్ష్మి, ఇందిరమ్మ ఇళ్లపైనా.. దేనిపైనైనా నేను సిద్ధం. మీరు మొహం చాటేసి.. ఖాళీగా ఉన్నప్పుడు పార్టీ ఆఫీస్‌కు వచ్చి.. పది మంది చెంచాలను పెట్టుకుని వారి ముందు పొంకనాలు కొట్టుడు కాదు. ఇంత ఓడగొట్టినా సిగ్గు లేదా? అన్నారు.



# జవహర్ నగర్‌లో ఉన్న డంపింగ్ యార్డ్‌ను వేరే ప్రాంతానికి తరలించాలి: ఎంపీ ఈటెల రాజేందర్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ( జవహర్ నగర్ సర్కిల్ ) డిసెంబర్ 24 ( నమస్తే ఉదయం ) జవహర్ నగర్ లో ఉన్న డంపింగ్ యార్డ్ ను వేరే ప్రాంతానికి తరలించాలని మల్కాజిగిరి పార్లమెంటు సభ్యులు ఈటెల రాజేందర్ అన్నారు. బుధవారం మల్కాజిగిరి లోకసభ పరిధిలో ఎక్కువమంది ప్రజలు ఇబ్బంది పడుతున్న సమస్య జవహర్ నగర్ డంప్ యార్డు వద్ద జేఏసీ చేపట్టిన నిరసనలో మల్కాజిగిరి పార్లమెంటు సభ్యులు ఈటెల రాజేందర్ పాల్గొని నెలకొన్న సమస్యను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీ ఈటెల రాజేందర్ మాట్లాడుతూ చెత్త నుండి విద్యుత్తు ఉత్పత్తి కోసం ఏర్పాటు చేసిన పవర్ ప్లాంట్ వల్ల ఇళ్ల మీద పడుతున్న బూడిదను, చెత్త నిలువ వల్ల రంగు మారుతున్న భూగర్భ జలాల పరిస్థితులను సమీక్షించామన్నారు. డ్రింకింగ్ వాటర్, స్కూల్స్, హాస్పిటల్స్ ఏర్పాటు చేయాలని.. హెల్త్ క్యాంప్స్ నిర్వహించాలని నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ ఆదేశించినా కూడా చెత్త నిర్వహణ సంస్థ రాంకీ, ప్రభుత్వం పట్టించుకోవడం లేదని స్థానిక ప్రజలు తన దృష్టికి తీసుకొచ్చినట్లు చెప్పారు. హైదరాబాద్ నగర చెత్త అంతా జవహర్ నగర్ - బాలాజీ నగర్ డంప్ యార్డ్ లో వేసి లక్షలాది మంది ప్రజల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం దానికి మద్దత్తు తెలుపుతుంది రాంకీ సంస్థ 2017 నుండి ప్రజలే జేఏసీ ఏర్పాటు చేసి మా పిల్లల ఆరోగ్యం పాడైపోతుందని విన్నవించారన్నారు. మా జీవితాలు నాశనం అవ్వడమే కాకుండా మేము సంపాదించిన సంపదంతా ఆస్పత్రులకే అవుతున్నాయని స్థానికులు ఆందోళన మెచ్చుపరిచారని అన్నారు. చేసిన కష్టం మందులకే సరిపోతుంది, అనేక రోగాలతో పాటు క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు సంక్రమిస్తున్నాయని స్థానిక ప్రజలు వాపోయారు అన్నారు. ఆడబిడ్డలకు డంపింగ్ యార్డ్ వల్ల అబార్షన్ అవుతున్నాయి వివరించారు అన్నారు. వేసి చేపట్టిన నిరసనకు మోహన్ రెడ్డి, విక్రమ్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, బీజేపీ నాయకులు అండగా ఉన్నట్టు చెప్తారని అన్నారు. 2015 లో ఆర్డర్ వచ్చిన అబద్ధపు సమాచారం ఇచ్చి మోసం చేశారని స్థానిక ప్రజలు ఆరోపించారు. నీటిశుద్ధి చేయకుండా విడుదల చేయడం వల్ల ఇక్కడి నుండి ఘట్కేసర్ వరకు ఉన్న కుంటలు, చెరువులు అన్నీ కలుషితం అవుతున్నాయని చెప్పారు. ఎదులాబాదు చెరువులో కోట్ల రూపాయల విలువైన చేపలు చనిపోతున్నాయని తన దృష్టికి తెచ్చారన్నారు. భూగర్భ జలాలు కలుషితం కావడం వల్ల ఆ నీటిని తాగిన పశువులు సైతం అనేక బారిన పడుతున్నాయని అన్నారు. గాలి, నీటి కాలుష్యం వల్ల చర్మ వ్యాధులు, కాన్సర్, కిడ్నీ సమస్యలు, పిల్లలు పుట్టక పోవడం లాంటి అనేక సమస్యలతో ఇక్కడి ప్రజలు సతమతమవుతున్నారు. కోర్టుకు తప్పుడు సమాచారం ఇచ్చి డంపింగ్ యార్డ్ ను నడిపించే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. డంప్ యార్డ్ ను ఎత్తివేయాలని ఏ ప్రజలైతే డిమాండ్ చేస్తున్నారో వారికి బీజేపీ పార్టీగా, స్థానిక ఎంపీ గా మద్దత్తు తెలుపుతున్నాను, దీనికి పరిష్కారం దొరికేంత వరకు వదిలిపెట్టే పరిస్థితి లేదని హెచ్చరిస్తున్నాను. నేనే స్వయంగా ప్రధాన మంత్రి కి ప్రధాన న్యాయమూర్తికి, పర్యావరణ శాఖ మంత్రికి, ఈ రాష్ట్ర ముఖ్యమంత్రికి, జిహెచ్ఎంసి కి లేక రాస్తానని ఆయన తెలిపారు.





మధుబన్ కాలనీ షాలెం చర్చ్ లో జరిగిన క్రిస్మస్ వేడుకలలో పాల్గొన్న పీసీసీ ప్రధాన కార్యదర్శి , సీ ఎం ఎస్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు సానెం శ్రీనివాస్ గౌడ్

రాజేంద్రనగర్ ఆదర్శ విద్యాలయ హై స్కూల్ లో జరిగిన క్రిస్మస్ వేడుకలలో పాల్గొన్న చిన్నారులు, ఉపాధ్యాయినిలు

క్రిస్మస్ ట్రీ వద్ద శ్రేష్ఠ మేరీ



# క్రైస్తవులు ఐక్యంగా ఉండాలి : సానెం శ్రీనివాస్ గౌడ్

బుద్వేల్, డిసెంబరు 24 (నమస్తే ఉదయం) : క్రైస్తవులందరు ఖక్యంగా ఉండాలని పీసీసీ ప్రధాన కార్యదర్శి, సీఎస్ఎం ఫౌండేషన్ వ్యవస్థాపకులు సానెం శ్రీనివాస్ గౌడ్ అన్నారు. మధుబన్ కాలనీ లోని షాలేమ్ ప్రార్థన మందిరంలో మంగళవారం రాత్రి చర్చి పాస్టర్ సిస్టర్ ఆశా జ్యోతి ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సానెం శ్రీనివాస్ గౌడ్ పాల్గొని క్రిస్మస్ కేక్ కట్ చేశారు. క్రైస్తవులందరికి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఐక్యంగా ఉంటేనే ప్రభుత్వ పరంగా వచ్చే సంక్షేమ పథకాలను పొందుకోవడానికి వీలుంటుందన్నారు. కార్యక్రమంలో నాయకులు కె రవీందర్ గౌడ్, వివిధ చర్చీల పాస్టర్లు బ్రదర్ కుమార్, రెవరెండ్ షాలేమ్ రాజు, రెవరెండ్ పాల్ దేవరాజ్. రెవరెండ్ ఎం విజయ్ కుమార్ , రెవరెండ్ కృష్ణపాల్, పాస్టర్ యేసన్న, పాస్టర్ సుజాత తదితరులు పాల్గొన్నారు.

**రాజేంద్రనగర్ ఆదర్శ విద్యాలయ హై స్కూల్ లో :**

రాజేంద్రనగర్ ఆదర్శ విద్యాలయ హై స్కూల్ లో బుధవారం క్రిస్మస్ వేడుకలను నిర్వహించారు. చిన్నారులు క్రిస్మస్ తాత అలంకరణలో ఆకట్టుకున్నారు. ఉపాధ్యాయినీ లు సైతం క్రిస్మస్ సంబరాలలో పాల్గొన్నారు. క్రిస్మస్ అంటే యేసు క్రీస్తు జననం, ఆయన ప్రపంచానికి చూపిన ప్రేమ గుర్తుకు వస్తుందన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ గిరిజా దేవి, వైస్ ప్రిన్సిపాల్ అప్సర్ షాహీన్, ఉపాధ్యాయినీలు హేమలత, శ్రీదేవి, ఆస్మ, పద్మ, ప్రియాంక, నాజియా తదితరులు పాల్గొన్నారు.

# రాజేంద్రనగర్ నియోజకవర్గంలో క్రైస్తవ సంఘాల సుందరీకరణకు రూ.19. 5 లక్షలు విడుదల


బుద్వేల్, డిసెంబరు 24 (నమస్తే ఉదయం) : రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని 65 చర్చిల ముస్తాబు కోసం ప్రభుత్వ పరంగా రూ. 19.5 లక్షలను మంజూరు చేసిందని రాజేంద్రనగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ బి సురేందర్ రెడ్డి , డిప్యూటీ ప్రాజెక్టు ఆఫీసర్ డాక్టర్ స్వాతీ లు తెలి పారు. అందుకు సంబందించిన చెక్కును బుధవారం క్రిస్టియన్ మైనారిటీ కార్పోరేషన్ ద్వారా రాజేంద్రనగర్ సర్కిల్ కార్యాలయానికి అందజేశారు. అనంతరం క్రిస్టియన్ నాయకుడు ఆర్ శ్రావణ్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డి సహకారంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ సంవత్సరం క్రిస్మస్ పర్వదినం సందర్భంగా చర్చీల ముస్తాబు కోసం దరఖాస్తు చేసుకున్న ఒక్కోక్క చర్చికి రూ. 30వేల చొప్పున అందచేసిందన్నారు. రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాశ్ గౌడ్, క్రిస్టియన్ మైనారిటీ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్ లు ప్రత్యేక చొరవ తీసుకుని రాజేంద్రనగర్ నియోజకవర్గంలో ఉన్న 65 చర్చీలకు రూ.195 లక్షలను మంజూరు చేయించారన్నారు. ఇప్పటి వరకు దరఖాస్తు చేసుకోలేని వారు డిసెంబరు 31వ తేదీ లోగా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి ఎం. కొమురయ్య, క్రైస్తవ సంఘాల ప్రతినిధి మలాకీ రత్నం, శ్రీ తీనివాస సేవా సమితి అధుతులు పెండ్యాల సాయి మల్లిక్, కమ్యూనిటీ ఆర్గనైజర్ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు వేగంగా డబ్బు చెల్లించడంలో రాష్ట్ర స్థాయిలో జనగామ జిల్లా ప్రధమ స్థానం

**రైతన్నలకి అండగా....జిల్లా యంత్రాంగం**

**వేగవంతం గా కొనుగోళ్లు**

**నిరంతర పర్యవేక్షణ, తనిఖీ లు**

**గత ఖరీఫ్ రికార్డ్ బ్రేక్**

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**



వరి ధాన్యం లోడింగ్ ను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్

జనగామ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 24(నమస్తే ఉదయం): ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ అంటే ఒక సవాల్, సమస్యలతో కూడుకున్న ప్రక్రియ. కానీ...జనగాం జిల్లా లో ఈ ప్రక్రియ చాలా సాఫీగా, సజావుగా, వేగవంతం గా సాగుతుంది. ఎందుకంటె... అధికారుల నిరంతర పర్యవేక్షణ, ఆధునిక సౌకర్యాల వినియోగం, వెను వెంటనే సమస్య ల పరిష్కారం,తేమ శాతం పరిశీలన, ఏరోజు వచ్చిన దాన్యాన్ని అదే రోజు తూకం వేయించడం, ట్యాబ్ ఎంట్రీ చేపించి డబ్బులు వెంటనే జమ చేయడం వంటివి చేయడమే ఇందుకు ఉదాహరణ. ఏ సీజన్ కు ఆ సీజన్ లో కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పక్కా కార్యాచరణ వల్ల జిల్లా లో ఇప్పటి వరకు జరిగిన కొనుగోళ్ళ వివరాలు. గత ఖరీఫ్ రికార్డ్ కంటే ప్రస్తుత ఖరీఫ్ 2025-26 సీజన్లో ఇప్పటివరకు 37,101 మంది రైతుల నుంచి 14,73,608 క్వింటాళ్ళ వరి ధాన్యం కొనుగోలు చేసి మొత్తం 329.74 కోట్ల రూపాయలను నేరుగా రైతుల ఖాతాలలో జమ చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు. ఇది...గత ఖరీఫ్ 2024-25 సీజన్ కంటే ఎక్కువ అని... గత ఖరీఫ్ 2024-25 సీజన్లో మొత్తం 9,10,431 క్వింటాళ్ళ వరి ధాన్యం కొనుగోలు చేసి మొత్తం 211.21 కోట్ల రూపాయలు రైతుల ఖాతాలలో జమ చేయడం జరిగిందన్నారు. అలాగే ఈ ఖరీఫ్ 2025-26 సీజన్లో సన్న ధాన్యం అమ్మిన రైతులకు బోనస్ రూపేణా ఇప్పటికే 12.01 కోట్లు వారి అకౌంట్లలో జమ అయిందన్నారు. జిల్లాలో ప్రొక్యుర్మెంట్ మొదలైనప్పటినుంచి నేటివరకు కొనుగోలు కేంద్రాలలో కొన్న ప్యాడి వెనువెంటనే ట్యాగ్ చేసిన మిల్లులకు పంపించి, సంబందిత కొనుగోలు వివరాలు ఏరోజుకారోజు ఆన్లైన్ లో నమోదు చేయడం ద్వారా ఏ జిల్లాలో లేనివిధంగా రైతులకు వేగంగా డబ్బు చెల్లించడంతో రాష్ట్ర స్థాయిలో జనగామ జిల్లా ప్రధమ స్థానంలో ఉ ందన్నారు. కలెక్టర్ ఆదేశాల మేరకు.. నిరంతరం గ్రామ, మండల, జిల్లా స్థాయి అధికారులు పర్యవేక్షణ చేస్తూ, ప్రతీ కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా, సాఫీగా సాగేలా అధికారులు కృషి చేస్తున్నారు.



## ఎర్రవల్లి మండలం ఎంపీడీవో ను మర్యాదపూర్వకంగా కలిసిన వేముల గ్రామ సర్పంచ్ డి రాజు

ఎర్రవల్లి, డిసెంబర్ 24 (నమస్తే ఉదయం)ఎర్రవల్లి మండలం వేముల గ్రామ సర్పంచ్ గా బాధ్యతలు స్వీకరించిన డి.రాజు బుధవారం ఎర్రవల్లి ఎంపీడీవో మహ్మద్ అబ్దుల్ సయిద్ ఖాన్ ను మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మహ్మద్ అబ్దుల్ సయిద్ ఖాన్ మాట్లాడుతూ... గ్రామంలో ఉన్న సమస్యలు తమ దృష్టికి తీసుకరావాలని సమస్యలు పరిష్కరిస్తామన్నారు. గ్రామస్తులు పంచాయితీ కార్యదర్శి రాజేశ్వరి కి సహకరించి గ్రామ అభివృద్ధికి తోడ్పడగలరని సూచించారు.

## జిల్లా ప్రజలకు క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు

**జనగామ డీసీసీ అధ్యక్షురాలు ధన్వంతి లకావత్**



జనగామ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 24 (నమస్తే ఉదయం) : జనగామ జిల్లా ప్రజలందరికీ ముఖ్యంగా క్రైస్తవ సోదర సోదరీ మణులకు క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తు న్నట్లు కాంగ్రెస్ పార్టీ జనగామ జిల్లా అధ్యక్షురాలు ధన్వంతి లకావత్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభు యేసు క్రీస్తు బోధించిన ప్రేమ, శాంతి, క్షమ, సేవా భావం ఇవాల్టి సమాజానికి ఎంతో అవసరమన్నారు. మతాల మధ్య సౌభ్రాతృత్వం, ఐక్య తతోనే దేశం ముందుకు సాగుతుందన్నారు. ప్రతి పండుగ అందరికి మనల్ని మరింత దగ్గర చేస్తుందన్నా రు. బలహీన వర్గాల సంక్షేమం, పేదల అభ్యున్నతి కోసం యేసు క్రీస్తు చూపిన మార్గం అందరికీ ఆదర్శమని, ఆ విలువలను కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ కాపాడుతూ వచ్చిందని తెలిపారు. అన్ని వర్గాల ప్రజల శ్రేయస్సు కోసం కాంగ్రెస్ పార్టీ నిరంతరం కృషి చేస్తుందన్నారు. ఈ క్రిస్మస్ పండుగ జనగామ జిల్లా ప్రజల జీవితాల్లో శాంతి, సంతోషం, ఆరోగ్యం, సమృద్ధిని తీసుకురావాలని ఆకాంక్షిస్తూ మరోసారి హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు.



బంగ్లాదేశ్ ప్రధాని మహ్మద్ హుస్సేన్ దిష్టి బొమ్మను దహనం చేస్తున్న బీజేపీ నాయకులు

## బంగ్లాదేశ్లో హిందువులపై దాడులను ఆపాలి: బీజేపీ

బుద్వేల్, డిసెంబరు 24 (నమస్తే ఉదయం) : బంగ్లాదేశ్ లో హింధువులపై జరుగుతున్న దాడులను ఖండిస్తు బుధవారం బీజేపీ అత్తాపూర్ డివిజన్ అధ్యక్షుడు సులిగె వెంకటేశ్ ఆధ్వర్యంలో హైదర్ గూడ చౌరస్తాలో బంగ్లాదేశ్ ప్రధానమంత్రి మహ్మద్ హుస్సేన్ దిష్టిబొమ్మను దహనం చేశారు. బంగ్లాదేశ్ లో హిందువులపై జరుగుతున్న దాడులను అరికట్టడానికి ఐక్యరాజ్య సమితి జోక్యం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు ఎన్ మల్లారెడ్డి, ఎం కొమురయ్య, కాడెం సుదాకర్, పి.మల్లేశ్ యాదవ్, రాచూరి రాజశేఖర్, షాబాద్ విజయ్ కుమార్ , డి.సత్యనారాయణ ముదిరాజ్, కిరణ్ చారి, రావుల జగన్, వెంకట్ రెడ్డి, రాజు పహిల్వాన్, తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి ని కలిసిన ఇటీవల విజయం సాధించిన సర్పంచులు

## గ్రామాభివృద్ధి కోసం నూతన సర్పంచులు అంకితభావంతో పనిచేయాలి: ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి

**పంచాయితీ ఎన్నికల్లో గెలుపొందిన వారిని ఘనంగా సత్కరించిన ఎమ్మెల్యే**

పటాన్ చెరు, డిసెంబర్ 24 (నమస్తే ఉదయం): ఇటీవల ముగిసిన పంచాయితీ ఎన్నికల్లో గెలుపొందిన వారిని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఘనంగా సత్కరించారు సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు నియోజకవర్గం గుమ్మడిదల మండల పరిధిలోని అనంతారం, వీరారెడ్డిపల్లి, కొత్తపల్లి, రామిరెడ్డిబావి, నల్లవల్లి కానుకుంట, మంబాపూర్ గ్రామాలకు ఇటీవల ఎన్నికైన సర్పంచులు, ఉప సర్పంచ్లు, వార్డు సభ్యులను ఎమ్మెల్యే ఘనంగా సన్మానించారు.

బుధవారం పటాన్ చెరు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గెలుపొందిన సభ్యులు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జీఎంఆర్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ప్రజల చేత ఎన్నికయ్యే ప్రజాప్రతినిధులు ప్రజా సంక్షేమమే పరమావధిగా పనిచేయాలని సూచించారు. తాను గ్రామాల అభివృద్ధికి ఎల్లప్పుడూ సంపూర్ణ సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గుమ్మడిదల మాజీ జెడ్పీటిసి కుమార్ గౌడ్, సీనియర్ నాయకులు షేక్ హుస్సేన్, వెంకటేష్, నూతన సర్పంచులు కొమ్ము శ్రీను, దుర్గా నర్సింగ్ రావు, మంజుల సత్తయ్య, ఉప సర్పంచులు పోచయ్య, యాదిరెడ్డి, జయేంద్ర రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



క్రిస్మస్ కేక్ ను కట్ చేస్తున్న సి. ఉపేందర్ రెడ్డి

## ఏకశిలా పబ్లిక్ స్కూల్లో ఘనంగా ప్రీ క్రిస్మస్ వేడుకలు

జనగామ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 24 ( నమస్తే ఉదయం) : క్రిస్మస్ పండుగ సందర్భంగా ఏకశిలా పబ్లిక్ స్కూల్లో ప్రీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగిందని పాఠశాల సెక్రెటరీ సి.ఉపేందర్ రెడ్డి అన్నారు. బుధవారం జనగామ జిల్లా కేంద్రం లోని ఏకశిలా పబ్లిక్ స్కూల్లో విద్యార్థినీ విద్యార్థులచే ప్రీ క్రిస్మస్ వేడుకల సందర్భంగా క్రిస్మస్ కేక్ కట్ చేసి పిల్లలతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం విద్యార్థులు శాంటా క్లాస్ దుస్తులు ధరించి ఉ త్సాహంగా పాల్గొన్నారు. పిల్లలకు మిఠాయి, స్వీటు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక పాఠశాల ఉపాధ్యాయ బృందంతో పాటు విద్యార్థులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## యేసుక్రీస్తు బోధనలు నేటి సమాజానికి ఎంతో ఆదర్శప్రాయం

**క్రైస్తవులకు క్రిస్మస్ శుభాకాంక్షలు**

**జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**



జనగామ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 24 (నమస్తే ఉ దయం): శాంతి, ప్రేమ, కరుణల సందేశాన్ని అందించిన యేసుక్రీస్తు జన్మదిన వేడుకలను పురస్కరించుకుని జిల్లా ప్రజలకు జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ బుధవారం ఒక ప్రకటన ద్వారా క్రైస్తవులకు క్రిస్మస్ శు భాకాంక్షలు తెలిపారు. యేసుక్రీస్తు బోధనలు నేటి సమాజానికి ఎంతో ఆదర్శప్రాయమని ప్రజలు ప్రేమ, సేవాభావంతో మానవత్వాన్ని కాపాడు కోవాలని కలెక్టర్ సూచించారు. ఈ వేడుకలను పరస్పర సౌహార్దంతో ఘనంగా జరుపుకోవాలని కోరారు. ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, ఆనందంగా జీవించాలని, భగవంతుని దీవెనలు అందరికీ ఉండాలని కలెక్టర్ ఆకాంక్షించారు.

## రాష్ట్ర ఐఎంఏ యాక్షన్ కమిటీ రాష్ట్ర కన్వీనర్గా లక్ష్మీనారాయణ నాయక్



జనగామ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 24(నమస్తే ఉదయం): తెలంగాణ రాష్ట్ర ఐఎంఎ యాక్షన్ కమిటీ, యాంటీ-క్వాకరీ కమిటీ కన్వీనర్ గా జనగామ జిల్లా కేంద్రానికి చెందిన డాక్టర్ లకావత్ లక్ష్మీనారాయణ నాయక్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ తెలంగాణ స్టేట్ కమిటీ నా పై నమ్మకం ఉంచి ఇచ్చిన బాధ్యతలను నిశ్శంకంగా, సమర్థవంతంగా నెరవేరుస్తాను అని బుధవారం ఒక ప్రకటన లో తెలిపారు. ఐఎంఏ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు కిషన్, అశోక్, స్టేట్ ఫైనాన్స్ సెక్రెటరీ దయాల్ సింగ్ కు కృతజ్ఞతలు తెలిపారు.



## బిఆర్ ఎస్ పార్టీలో బొల్లారం యువత చేరికలు

**మాజీ మంత్రి హరీష్ రావు సమక్షంలో చేరిక**

పటాన్ చెరు, డిసెంబర్ 24 (నమస్తే ఉదయం): బొల్లారం మున్సిపల్ పరిధిలోని పలు కాలనీలకు చెందిన యువకులు బిఆర్ ఎస్ పార్టీలో చేరారు. బుధవారం జిన్నారం మాజీ జెడ్పీటీసీ కొలన్ బాల్ రెడ్డి నేతృత్వంలో బొల్లారం కు చెందిన యువకులు హరీష్ రావు సమక్షంలో పార్టీలో చేరారు. బొల్లారం యువ నాయకుడు చిన్నా తన బృందంతో కలిసి హరీష్ రావు నివాసంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమం లో బొల్లారం మునిసిపల్ మాజీ కౌన్సిలర్ టి.సాయికిరణ్ రెడ్డి, ఖాజీపల్లి మాజీ సర్పంచ్ ఆకుల నవీన్,మాజీ ఎంపీటీసీ రత్నం,ఆకుల భార్గవ్,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీశైలం,ఖాసీం ముఖ్య నాయకులు సంపత్ రెడ్డి,మైలారం శ్రీనివాస్,సమీర్,సురేష్,అశోక్ ముత్తు, ఎల్లప్ప,గిరి ఘని,శివ,శంకర్, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.





## సౌత్ జోన్ అథ్లెటిక్స్ ఎంపికైన జిల్లా వాసులు

గద్వాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 24 (నమస్తే ఉదయం)జోగులాంబ గద్వాల జిల్లా కేటిదొడ్డి మండలం మల్లాపురం కు చెందిన శ్రీనివాస్,ఉదయ్ కుమార్ లు బెంగుళూర్ లో జరిగే సౌత్ జోన్ అథ్లెటిక్స్ టోర్నమెంట్ కు ఎంపికయ్యారు. పాలమూరు విశ్వ విద్యాలయం లో మాస్టర్ ఆఫ్ సోషల్ వర్క్ లో పీజీ చేస్తున్న శ్రీనివాస్, ఉదయ్ కుమార్ కు సౌత్ జోన్ అథ్లెటిక్స్ సెలక్షన్ రన్నింగ్ విభాగం లో శ్రీనివాస్ 100మీటర్ల గాను 11 సెకండ్ల లో, ఉ దయ్ కుమార్ 200మీటర్లు 24సెకండ్లలో పూర్తి చేసి సౌత్ జోన్ పోటీలకు ఎంపికయ్యారు. బెంగుళూరు రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్స్ లో జరిగే టోర్నమెంట్ కి పాలమూరు యూనివర్సిటీ నుండి ప్రాతినిధ్యం వహించనున్నారు. గ్రామానికి చెందిన విద్యార్థులు సౌత్ జోన్ అథ్లెటిక్స్ కు ఎంపిక అవడం పట్ల గ్రామస్తులు, కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

## పదేళ్ల పాలనలో ఒక్క ఎకరాకు నీళ్లిచ్చారా..?

**కిసాన్ కాంగ్రెస్ వనపర్తి జిల్లా అధ్యక్షుడు వేముల శ్రీనివాస్ రెడ్డి**



కొత్తకోట, డిసెంబర్ 24(నమస్తే ఉదయం) బీఆర్ఎస్ రాష్ట్రంలో పదేండ్లు అధికారంలో ఉంటే ఒక్క ప్రాజెక్టు నైనా పరిపూర్ణంగా పూర్తి చేసి, ఆయకట్టుకు పూర్తిస్థాయిలో ఒక్క ఎకరకన్నా నీళ్లు ఇచ్చారా..? వనపర్తి జిల్లా కాంగ్రెస్ కిసాన్ సెల్ అధ్యక్షులు వేముల శ్రీనివాస్ రెడ్డి ప్రశ్నించారు. బుధవారం కొత్తకోట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ...గత కాంగ్రెస్ హయాంలో దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి హయంలో జలయజ్ఞం ద్వారా ఉమ్మడి పాలమూరు జిల్లాలలో 90 శాతం పూర్తి చేసిన కల్వకుర్తి, బీమా, నెట్టెంపాడు, కోయిల్ సాగర్, శంకర్ సముద్రం రిజర్వాయర్ వంటి కీలక ప్రాజెక్టులను పెండింగ్ ప్రాజెక్టులు గానే పెట్టారని ఆరోపించారు. ఆ ప్రాజెక్టులకు రూ.2000 కోట్లు వెచ్చించి ఉంటే ఆ ప్రాజెక్టులన్ని పూర్తి అయ్యేవని పదేళ్లు పాలనలో పెండింగ్ ప్రాజెక్టులు పట్టించుకున్న పాపను పోలేదన్నారు.కేసిఆర్ అధికారంలో నుంచి దిగేదాకా అవి పెండింగ్ ప్రాజెక్టులుగానే మిగిలి పోయాయని ఆయన విమర్శించారు.పది సంవత్సరాలు అధికారంలో ఉన్న పూర్తి స్థాయిలో కృష్ణ జలాలను వాడుకోవడంలో విఫలమయ్యారన్నారు. పదేండ్లు ప్రభుత్వ పాలనలో హడావుడి తప్ప ఒక ఎకరానికి నీరు పారలేదన్నారు. ఎన్నికల ముందు మోటార్ ఆన్ చేసి ప్రాజెక్టు పూర్తి అయిందని ఫోజులిచ్చారు తప్పా, కాల్వలు తవ్వక, రైతులకు నీళ్లు ఇవ్వక మోసం చేశారని ఒక ప్రకటనలో ఆగ్రహం వ్యక్తం చేశారు.



## రాష్ట్ర స్థాయి సైన్స్ ఎగ్జిబిట్స్కు ఎంపికైన విద్యార్థులను అభినందించిన గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి

గద్వాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 24(నమస్తే ఉదయం)రాష్ట్ర స్థాయి సైన్స్ ఎగ్జిబిట్స్ కు ఎంపికైన విద్యార్థులను గద్వాలఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి అభినందించారు. మంగళవారం గద్వాల బాలుర ప్రభుత్వ స్కూల్ లో జరిగిన 53వ జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో గద్వాలలోని విశ్వం అక్షర కాన్సెప్ట్ స్కూల్ విద్యార్థులు ప్రదర్శించిన ప్రదర్శనలకు రాష్ట్ర స్థాయి ఎగ్జిబిట్స్ కు ఎంపికైయ్యాయి. ఈ సందర్భంగా బుధవారం గద్వాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్రెడ్డి జిల్లా స్థాయిలో ప్రతిభచాటిన చుక్క లక్ష్మీప్రణీత, వంశిక విద్యార్థినిలను శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులు సైన్స్పై అవగాహన పెంచుకుంటే భవిష్యత్తులో శాస్త్రవేత్తలుగా ఎదిగే అవకాశాలు ఉ ంటాయన్నారు. రాష్ట్ర స్థాయిలో రాణించి జిల్లాకు మంచి పేరు తీసుక రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి, నాయకులు శ్రీరాములు, విశ్వం అక్షర కాన్సెప్ట్ స్కూల్ కరస్పాండెంట్ శ్రీధర్, ప్రిన్సిపాల్ ఎవి రత్నం, ఉ పాధ్యాయుడు ఒసామా మహ్మద్, తదితరులు పాల్గొన్నారు.



## ఈనెల 27 నుంచి 88వ విశ్వశాంతి మహాయాగం మహెూత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం

గద్వాల:జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో ఈ నెల 27 నుంచి జనవరి12 వరకు 88వ విశ్వశాంతి మహాయాగ మహెూత్సవం నిర్వహిస్తున్నట్లు శ్రీకృష్ణ పీఠాధిపతి కృష్ణజ్యోతి స్వరూపానంద స్వామీజీ బుధవారం గద్వాలలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీకృష్ణ పీఠాధిపతి కృష్ణ జ్యోతి స్వరూపానంద స్వామి ఆధ్వర్యంలో గద్వాల జిల్లా కేంద్రంలోని మేలచెర్వు చౌరస్తాలో గల గద్వాల జిల్లా సంబరాల స్థలంలో 16రోజుల పాటు ఈ మహెూత్సవాలు నిర్వహిస్తున్నట్లు, అయుత చండీ, అతిరుద్రం, శ్రీ సీతారామ సామ్రాజ్య పట్టాభిషేకాలు, యాగాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. దీనికిగాను ప్రత్యేకంగా వేసిన యాగశాలలో యజ్ఞకుండాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.విశ్వశాంతి కోసం భక్తులు కృషి చేయాలి అని తాము నిర్వహించే ఈ యాగంలో పాల్గొని పాడిపంటలు, అభివృద్ధి కోసం కృషిచేయాలని ఆయన కోరారు. ప్రతిరోజు ఉదయం 6 నుంచి 7 గంటల వరకు ధ్యానం, ఉపనిషత్ భాష్యం, ఉదయం 11 గంటలకు మద్భగవద్గీత, భాగవతంపై స్వామిజీ అమృత భాష్యాలు ఉంటాయి. ఈ యాగంలో, పూజల్లో, హెూమంలో, అభిషేక, అర్చనల్లో అందరూ ఉచితంగా పాల్గొనవచ్చు. భక్తులకు ప్రతిరోజు ఉదయం, రాత్రికి అల్పాహారం, మధ్యాహ్నం అన్నదానం ఉంటుందని తెలిపారు.



నూతన వధూవరులను ఆశీర్వదిస్తున్న నాయకులు

## చిన్నారులను ఆశీర్వదించిన వనపర్తి జిల్లా సీనియర్ నాయకులు ఎం భీమ్ రెడ్డి

కొత్తకోట, డిసెంబర్ 24(నమస్తే ఉదయం) కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రానికి చెందిన గోల్డ్ స్మిత్ ఆనంద్ కుమార్ కుమారుడు అరుణ్ కుమార్ పుట్టినరోజు వేడుక ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి వనపర్తి జిల్లా సీనియర్ నాయకులు మూలమల్ల భీమ్ రెడ్డి, నాయకులు పాల్గొని ఆశీర్వదించారు... ఆనంద్ ఫంక్షన్ హాల్లో పుట్టు పంచె కార్యక్రమం లో మాజీ సర్పంచ్ ,వనపర్తి జిల్లా సీనియర్ నాయకులు మూల మళ్ళ భీమ్ రెడ్డి తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించారు.

## కొత్తకోట పట్టణ కేంద్రంలో క్రిస్మస్‌కు ముస్తాబైన చర్చిలు



కొత్తకోట ,డిసెంబర్ 24( నమస్తే ఉదయం) కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలో క్రిస్మస్ వేడుకలకు చర్చిలు ముస్తాబయ్యాయి. పట్టణ కేంద్రంలోని యం. బి చర్చ్ ,హెబ్రోన్ మండలంలోని పలు గ్రామాలలో క్రిస్టమస్ పండుగ సందర్భంగా చర్చిలను విద్యుత్ దీపాలతో ఆకర్షణీయంగా ఏర్పాట్లు చేశారు.



## కుల మతాలకు అతితంగా క్రిస్మస్ వేడుకలు జరుపుకునే ఆనవయితీ ఉంది..

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ( ఉప్పల్ నియోజకవర్గం ) డిసెంబర్ 24 ( నమస్తే ఉదయం ):-కుల మతాలకు అతీతంగా క్రిస్మస్ వేడుకలు జరుపుకునే అనవతి ఉందని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ మందుమూల పరమేశ్వర్ రెడ్డి అన్నారు. బుధవారం ఉప్పల్ నియోజకవర్గం ఎస్ రావు నగర్ డివిజన్ లో క్రిస్మస్ వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ ఉప్పల్ నియోజకవర్గ ఇన్చార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి ప్రసంగిసస్తూ ఎ ఎస్ రావు నగర్ లో కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షుడు కాశీటిప్రసాద్ ఆధ్వర్యంలో జమ్మిగడ ఏర్పాటుచేసిన క్రిస్మస్ వేడుకలో సభకు అతిథిగా హాజరైనందుకు సంతోషంగా ఉందన్నారు. యువత కుల మతాల కతీతంగా సమాజశ్రేయస్సుకు పాటుపడాలని అన్నారు. భారత దేశంలో హిందూ, ముస్లిమ్, సిక్ ఇసాయి ఇలా అన్నిమతాల ప్రజలకు సమాన హక్కులను భారత రాజ్యాంగం కల్పించిందని చెప్పారు. అన్ని మతాల సారం ఒక్కటేనని, దేవుడొక్కడే అని, మనిషి ప్రేమ భావాన్ని అలవర్చుకోవాలని అన్నారు. ప్రస్తుతం కొన్ని రాజకీయ పార్టీలు కుల, మత, ప్రాంతీయ రాజకీయాలతో ముడిపడి ఉందన్నారు. దేశ ఐక్యతలో విభిన్న మార్పులు సంభవించడతో భావి ప్రధాని, జాతీయ కాంగ్రెస్ నాయకులు రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర చేశారన్నారు. దేశంలో నెలకొన్న అశాంతిని తొలగించి దేశాప్రజలలో జాతీయ భావాన్ని పెంపొందించారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ డేనియల్, దేవదాస్, ఎ ఎస్ రావు నగర్ డివిజన్ అధ్యక్షులు కాశీటిప్రసాద్, మాజీ కార్పొరేటర్ పావని రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కోత అంజి రెడ్డి, ఆలూరయ్య, పాకాల రాజుగారు మేడ్చల్ మల్కాజిగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విట్టల్ నాయక్, అజీజ్, శ్రీకాంత్ రెడ్డి, పెద్ది నాగరాజు, పెద్ది శ్రీను, త్రినాథ్, ఉపేందర్ రెడ్డి, అల్లం రాకేష్ యాదవ్, తీనూరి శ్రీహరి, బాల్ నరసింహ, విల్సన్, రామలింగం, సందీప్, కిరణ్, విజయేందర్ పటేల్, రావు, సయ్యద్ రహ్మద్తుల, లింగం, నర్సింహ, రాధాకృష్ణ, మేఘరాజు, మోహన్, మల్లారెడ్డి, ఆదినారాయణ్, వాటర్‌ఫుట్ శ్రీను, శివ, సంజీవ్ రెడ్డి, ప్రభాకర్, ఎస్.కె.వల్లి, సత్యనారాయణ, ముత్తు, భవాని, సునీత, సంధ్య రాణి, రాధా, విజయలక్ష్మి నిర్మల, కే లక్ష్మి, పద్మ తదితరులు పాల్గొన్నారు.

## క్రైస్తవులందరికీ క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు: మహేష్ కురుమ



మేడ్చల్ జిల్లా ప్రతినిధి , డిసెంబర్ 24 ( నమస్తే ఉదయం )మేడ్చల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ కౌన్సిలర్ గౌడ మహేష్ కురుమ క్రైస్తవులందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. బుధవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశ్వమానవాళికి ప్రేమను, కరుణను పంచిన క్రీస్తు పుట్టినరోజు సందర్భంగా క్రైస్తవులందరికీ క్రిస్మస్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. ప్రేమ,దయ,శాంతి మార్గాలను చూపిన క్రీస్తు బోధనలు విశ్వమానవాళికి సదా ఆచరణీయం క్రీస్తు జన్మదినం నాడు యావత్ మానవజాతికి సంతోషకరమైన రోజైన క్రిస్మస్ రోజున ప్రజలందరూ ఆనందోత్సాహాల మధ్య పండుగ జరుపుకోవాలని కోరారు. తెలంగాణ రాష్ట్రం మేడ్చల్ మల్కాజ్ జిల్లా,గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్,ఉమ్మడి మేడ్చల్ మండల,మేడ్చల్ మున్సిపాలిటీ,మేడ్చల్ పట్టణ ప్రజా ప్రతినిధులకు, అధికారులకు,అధికారులకు పురప్రముఖులకు,నాయకులకు,కార్యకర్తలకు,ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియా, పోలీస్ సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులకు, ప్రజలందరికీ, మిత్రులకు, శ్రేయోభిలాషులకు, క్రైస్తవ సోదర, సోదరీమణులందరికీ ఆయన క్రిస్మస్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు.

## రంగారెడ్డి జిల్లా వ్యవసాయ విస్తరణ అధికారుల సంఘం అధ్యక్షులుగా ఎన్ సునీల్ కుమార్



బుద్వేల్, డిసెంబరు 24 (నమస్తే ఉదయం) తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విస్తరణ అధికారుల సంఘం రంగారెడ్డి జిల్లా అధ్యక్షులుగా ఎన్ సునీల్ కుమార్ ఎన్నికైనారు. బుధవారం రాజేంద్రనగర్ లోని రైతు వేధిక ఆవరణలో జరిగిన సమావేశంలో నూతన కమిటీ ని ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారిగా కె సురేందర్ రెడ్డి వ్యవహరించారు. కార్యదర్శిగా పి.శివతేజ గౌడ్,కోశాధికారిగా జి. రాఘవేంద్ర కుమార్ లు నియమితులైనారు. అసోసియేట్ ప్రెసిడెంట్ గా డి.కిరణ్మయి, ఉపాధ్యక్షులుగా పి.రవి. కె శ్రీకాంత్, ఉపాధ్యక్షురాలు(మహిళ) గా ఆర్ రాజేశ్వరీ, సం యుక్త కార్యదర్శులుగా సోను శ్రీ, రాంబాబు, వి. లిఖిత (మహిళ), సాంస్కృతిక కార్యదర్శిగా మోహినుద్దీన్, క్రీడల కార్యదర్శిగా వి. దీపిక, కార్యనిర్వాహక కార్యదర్శిగా ఎస్ సంతోష్, కార్యవర్గ సభ్యులుగా ఈ దీన, ఆసిఫా బేగం, వరలక్ష్మీ, టి.గీత, వాసవి లు నియమితులైనారు.



## సిపిఎం పోరాట ఫలితం...దిల్ ఖుష్ నగర్ బస్తీ వాసులకు బస్సు సౌకర్యం

### సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఐలాపురం రాజశేఖర్

కూకట్ పల్లి,డిసెంబర్ 24 (నమస్తే ఉదయం) ఏళ్ల తరబడి ప్రజలు ఎదుర్కొంటున్న రవాణా సమస్యకు సిపిఎం పార్టీ పోరాటం ద్వారా పరిష్కారం లభించిందని సిపిఎం పార్టీ బాలానగర్ మండల కారదర్శి ఐలాపురం రాజశేఖర్ తెలిపారు. బుధవారం కూకట్ పల్లి నియోజకవర్గ పరిధిలోని దిల్ ఖుష్ నగర్ బస్తీకి ఆర్టీసీ బస్సు సౌకర్యం అందుబాటులోకి రావడంతో రాజశేఖర్ పత్రికా ప్రకటనను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దిల్ ఖుష్ నగర్ బస్తీలో వేలాది మంది కార్మికులు, విద్యార్థులు, ఉద్యోగులు నివసిస్తున్నప్పటికీ, సరైన బస్సు సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనాల్సి వచ్చేదని, ముఖ్యంగా ఉదయం, సాయంత్ర వేళల్లో పనులకు వెళ్లే మహిళలు, వృద్ధులు, విద్యార్థులు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొనేవారని ఈ సమస్యపై సిపిఎం పార్టీ నేతలు, కార్యకర్తలు బస్తీ వాసులతో కలిసి నిరంతర పోరాటం నిర్వహించామని, ప్రజా ప్రతినిధులకు వినతిపత్రాలు, ఆర్టీసీ అధికారులకు ఫిర్యాదులు, నిరసన కార్యక్రమాల ద్వారా ప్రజల డిమాండ్‌ను బలంగా ముందుకు తీసుకెళ్లామని, దీని ఫలితంగా ఆర్టీసీ అధికారులు స్పందించి, దిల్ ఖుష్ నగర్ బస్తీకి బస్సు సౌకర్యం మంజూరు చేయడం జరిగిందని అన్నారు. ఇది ప్రజల ఐక్య పోరాటానికి వచ్చిన విజయం. ప్రజా సమస్యలపై పోరాడితే పరిష్కారం తప్పక సాధ్యమేనని, దిల్ ఖుష్ నగర్ బస్తీ వాసుల తరఫున ఈ పోరాటం ఇక్కడితో ఆగదని తెలిపారు. బస్సు సౌకర్యం ప్రారంభంతో దిల్ ఖుష్ నగర్ బస్తీ వాసుల్లో ఆనందం వెల్లివిరిసింది. బస్సు సౌకర్యం ప్రారంభమవడంతో స్థానికులు సిపిఎం పార్టీకి కృతజ్ఞతలు తెలిపారు.



## మినీ క్రిస్మస్ వేడుకలలో పాల్గొన్న పాపిరెడ్డి నగర్ కాంటెస్టడ్ అధ్యక్షుడు చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి

కూకట్ పల్లి, డిసెంబర్ 24 (నమస్తే ఉదయం) శేరిలింగంపల్లి నియోజక వర్గం, కుకట్ పల్లి డివిజన్ పాపిరెడ్డి నగర్ లోని ప్రజ్ఞా స్కూల్ లో కరస్పాండెంట్ అశోక్ ప్రీతం ఆధ్వర్యంలో మునికృష్ణ మినీ క్రిస్మస్ వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు పాపిరెడ్డి నగర్ కాంటెస్టడ్ అధ్యక్షుడు చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి, ఇతర సీనియర్ నాయకులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీధర్ రెడ్డి వీరితో కలిసి కేక్ కట్ చేసి విద్యార్థిని, విద్యార్థులందరికీ మినీ క్రిస్మస్ వేడుకలు తెలియజేస్తూ ప్రతి ఒక్కరూ ఆ దేవుని ఆశీర్వాదంతో విద్యారంగంలో ముందుకు వెళుతూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరుకున్నారు. కార్యక్రమంలో పాపిరెడ్డి నగర్ సీనియర్ నాయకులు ఏసిరెడ్డి భూపాల్ రెడ్డి, మాయ రాజయ్య, ములుగు కిరణ్, మోజస్, గంగుల రాజిరెడ్డి, మాయ బాల నరసయ్య, రవీందర్ రెడ్డి, సత్యప్రసాద్, వెంకట్రావు, పుల్లారావు తదితరులు పాల్గొన్నారు.



## ఏసుక్రీస్తు బోధనలు శాంతికి సహనానికి చిహ్నం

### టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్

కూకట్ పల్లి, డిసెంబర్ 24 (నమస్తే ఉదయం) ఏసు బోధనలు శాంతికి సహనానికి చిహ్నాలని, యావత్ ప్రపంచ మానవాళి ఆచరించదగ్గవని టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ పేర్కొన్నారు. కెపిహెచ్బి కాలనీ కల్చరల్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో, మూసాపేట జనతా నగర్ లోని న్యూ అపోలిస్టిక్ చర్చిలో క్రిస్మస్ వేడుకలు మంగళవారం రాత్రి ఘనంగా జరిగాయి. మంగళవారం రాత్రి కెపిహెచ్బి బస్ స్టాప్ లో నిర్వహించిన 16వ క్రిస్మస్ సంబరాలకు ముఖ్య అతిథులుగా ఆయన తో పాటు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్, పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, శేరి సతీష్ రెడ్డి, కల్చరల్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు రాజేష్ శంకర్ గౌడ్, గ్రంధాలయం చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, డివిజన్ ల అధ్యక్షులు తమ్మినేని ప్రవీణ్, కృష్ణ రాజ్ పుత్, పాస్టర్ జర్జ్ హెర్బట్, కాంటెస్టెడ్ ఎమ్మెల్యే సంజీవ్ రావు, మేకల మైఖేల్, యేసు రాజు, గొట్టిముక్కల వెంకట్, పొన్నం రజిత, యూత్ అధ్యక్షులు సలీం, డేవిడ్, అబ్బాస్, సంజయ్, నారాయణ, డివిజన్ అధ్యక్షులు, మహిళా అధ్యక్షురాళ్లు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, క్రిస్టియన్ సోదర, సోదరీమణులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## శివాలయం ముందు ఉన్న చికెన్ సెంటర్ ను వెంటనే తొలగించాలి

### జిహెచ్ఎంసి అధికారులకు ఫిర్యాదు చేసిన బిజెపి నాయకులు బాలు యాదవ్



కూకట్ పల్లి, డిసెంబర్ 24 (నమస్తే ఉదయం) దీనబంధు కాలనీలో గల శివాలయం ముందు ఉన్న చికెన్ సెంటర్ తో వచ్చే భక్తులు నానా ఇబ్బందులకు గురవుతున్నారని వెంటనే చికెన్ షాప్ ను తీసివేయాలని కూకట్ పల్లి డివిజన్ బిజెపి అధ్యక్షుడు బాలు యాదవ్ అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం, కూకట్ పల్లి డివిజన్ దినబంధు కాలనీ ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ సమీపంలో గల శివాలయం ముందు ఏర్పాటుచేసిన చికెన్ సెంటర్ తో భక్తులు తీవ్ర అసౌకర్యాన్ని ఎదుర్కొంటున్నారని, స్థానిక భక్తులు చికెన్ సెంటర్ ను ఆ ప్రదేశం నుండి తొలగించాలని పదేపదే అభ్యర్థించినప్పటికీ ఏ పార్టీ నాయకులు పట్టించుకోవడం లేదని స్థానికులు వాపోతున్నారు. ఈ విషయం తెలుసుకున్న భక్తులు కూకట్ పల్లి డివిజన్ బిజెపి అధ్యక్షుడు బాలు యాదవ్‌కు ఫోన్‌లో సమాచారం అందించారు. వెంటనే స్పందించిన బిజెపి నాయకులు సంఘటనా స్థలానికి చేరుకుని, జిహెచ్ఎంసి అధికారులతో మాట్లాడి అధికారికంగా ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మాజీ అధ్యక్షుడు భూపాల్ రెడ్డి, ఎస్సీ మోర్చా డివిజన్ అధ్యక్షుడు బండ కుమార్, జిఎస్ శ్రీకాంత్ యాదవ్, బిజెపి సీనియర్ నాయకులు రాజిరెడ్డి, రాష్ట్ర నాయకుడు గోవర్ధన్ చారి, డివిజన్ ఉపాధ్యక్షురాలు కవిత, రాష్ట్ర నాయకుడు సాయి కుమార్, డివిజన్ కార్యదర్శి రజిని, మాజీ అధ్యక్షుడు నర్సింగ్, కిసాన్ మోర్చా అధ్యక్షుడు మహేందర్ రెడ్డి, బీజేవైఎం అధ్యక్షుడు రవికుమార్ యాదవ్, యాదగిరి, సునీల్, సుభాష్, శంకర్, మహేందర్, శ్రీకాంత్, సునీల్ కుమార్, కరణ్ కుమార్, రమేష్, వెంకట్, శ్రీశైలం, సుశీల, తదితరులు పాల్గొన్నారు.



## బొల్లారం పబ్లిక్ స్కూల్‌లో సెమీ క్రిస్మస్ వేడుకలు

### నేరాలకు వ్యతిరేకంగా విద్యార్థుల ర్యాలీ

పటాన్ చెరు, డిసెంబర్ 24 (నమస్తే ఉదయం): సెమీ క్రిస్మస్ వేడుకలను బొల్లారం పబ్లిక్ స్కూల్ యాజమాన్యం ఘనంగా నిర్వహించింది. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో స్థానిక నాయకులు ఆనంద్ కృష్ణ రెడ్డి, వి.ప్రవీణ్ రెడ్డి ముఖ్య అతిథిలుగా హాజరై కేక్ కట్ చేసి వేడుకలు ప్రారంభించారు. అనంతరం పాఠశాల 2026 క్యాలెండర్ ను పాఠశాల నిర్వాహకులు ప్రభు కుమార్ తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం ఆధ్వర్యంలో నేరాలకు వ్యతిరేకంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు చేపట్టిన ర్యాలీని ఆయన జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ఆనంద్ కృష్ణారెడ్డి, ప్రవీణ్ రెడ్డిలు మాట్లాడుతూ పాఠశాల యాజమాన్యానికి, విద్యార్థులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. మత్తు పదార్థాలు, గంజాయి వలన కలిగే నష్టాల గురించి వివరించారు. వాటి బారిన పడకుండా ఉండాలని సూచించారు. విద్యార్థులు సోషల్ మీడియాకు దూరంగా ఉండాలన్నారు. సెల్ ఫోన్లకు బానిస కావద్దని, సైబర్ నేరాల బారిన పడకుండా ఉండేందుకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక బొల్లారం డివిజన్ ఎస్.ఐ కిష్టా రెడ్డి , పాస్టర్ జోబాబు, పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, స్థానికులు పాల్గొన్నారు.






కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలకు కండువా కప్పి స్వాగతిస్తున్న ఎమ్మెల్యే అనిల్ జాదవ్

## రానున్న ఎన్నికల్లో బి ఆర్ ఎస్ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి:బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

### బీఆర్ఎస్ పార్టీ లో చేరిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు

### బోథ్ నియోజకవర్గంలో గులాబీ జోష్

ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి , డిసెంబర్ 24(నమస్తే ఉదయం ) రాబోయే ఎన్నికల్లో పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని బోథ్ బి ఆర్ ఎస్ ఎమ్మెల్యే అనిల్ అన్నారు. బుధవారం నేరడిగొండ మండలంలోని కుమారి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గోండ్ల సంతోష్ ఆధ్వర్యంలో 26 మంది కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ ... తెలంగాణ ఉద్యమ నే,మాజీ సీఎం కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో ప్రగతి పథంలో ముందుకు సాగిందని, అందుకోసం కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు బి.ఆర్.ఎస్ లొ చేరారన్నారు.కష్టపడ్డ ప్రతీ కార్యకర్తలను గుర్తించేది బీఆర్ఎస్ పార్టీనే అని, అందరూ పార్టీ బలోపేతం కోసం కష్టపడితే పార్టీ అధికారం అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు కమలాకర్ రెడ్డి, విడిసి శ్రీనివాస్ గ్రామ కార్యకర్తలు ఉన్నారు.






బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్

## కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో తరలిరావాలి

### జిల్లా డిసిసి అధ్యక్షులు డాక్టర్ నరేష్ జాదవ్

### నేడు డిసిసి కార్యాలయం ప్రారంభం:బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్

ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి ,డిసెంబర్ 2025. (నమస్తే ఉదయం ) కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయ ప్రారంభోత్సవానికి పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో తరలిరావాలని ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు డాక్టర్ నరేష్ జాదవ్ పిలుపునిచ్చారు. బుధవారం ఆయన ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ..ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని రవితేజ హొటల్ సమీపంలో నూతనంగా ఏర్పాటైన జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) కార్యాలయ ప్రారంభోత్సవం ఉంటుందన్నారు .ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆయన జిల్లా శ్రేణులకు సూచించారు. అనంతర ఆదిలాబాద్ పట్టణంలోని రత్న గార్డెన్‌లో జిల్లా కాంగ్రెస్ పార్టీ సర్పంచుల కు డీసీసీ ఆధ్వర్యం లో సన్మాన కార్యక్రమం నిర్వహించబడుతుందన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం దిశగా నిర్వహిస్తున్న ఈ ముఖ్యమైన కార్యక్రమాలకు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు హాజరై సంఘటితంగా విజయవంతం చేయాలని బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ విజ్ఞప్తి చేశారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of VANITHA Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: M.DAMODHAR REDDY. "RNI. Title- Code: TELTEL/2023/87699**. Cell: 9492148733